



నగరంలోని గంగస్థాన్‌లో ప్రచారం చేస్తున్న బిగాల సతీమణి లత, సోదరీమణులు వాణి, రాణి

## ఎన్నికల ప్రచారంలో బిగాల కుటుంబీకులు

ఖలీల్‌వాడి, నవంబర్ 16 : బీఆర్ఎస్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తాను గెలిపించాలని కోరుతూ నగరంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ముమ్మర ప్రచారం చేస్తున్నారు. అయితే బిగాల సతీమణి లతతోపాటు ఆయన సిస్టర్స్ వాణి, రాణి గురువారం ప్రచారం ప్రారంభించారు. నగరంలోని గంగస్థాన్‌లోని పలు కాలనీల్లో ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు, చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ.. కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి బిగాలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నగరంలోని పలు డివిజన్లలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. నగరంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో బిగాల గణేశ్ గుప్తా చేపట్టిన అభివృద్ధిని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు.



నగరంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మహిళా నాయకులు



**నగరంలోని** 29వ డివిజన్‌కు చెందిన సుమారు 200 మంది యువకులు గురువారం రాత్రి అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బిగాల గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు, నగర అభివృద్ధిని ప్రజలకు వివరించాలని బిగాల వారికి సూచించారు.

– ఖలీల్‌వాడి, నవంబర్ 16

## రేపు చాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ సమావేశం

ఖలీల్‌వాడి, నవంబర్ 16 : చాంబర్ ఆఫ్ కామర్స్ 14వ కమిటీ సమావేశాన్ని ఈనెల 18న నిర్వహించనున్నట్లు చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌రావు తెలిపారు. జిల్లాకేంద్రంలో గురువారం ఆయన కార్యదర్శి కమల్‌తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జీఎస్టీ, రైల్వే బ్రాడ్‌గేజ్, ఆదాయపు పన్ను తదితర సమస్యల పరిష్కారం కోసం కమిటీ ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉంటుందన్నారు. గత నెల 30వ తేదీన 2023–25కు సంవత్సరానికి చెందిన 14వ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. కమిటీ సమావేశం బర్ధిపూర్‌లోని కృష్ణ కాంటినెంటల్ హోటల్‌లో ఉదయం 11.30 గంటలకు ఉంటుందని తెలిపారు. సమావేశానికి ముఖ్యఅతిథులుగా జిల్లా జడ్జి సునీత కుంచాల, ఇన్‌స్టాలేషన్ అధికారి, తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ –హైదరాబాద్ అధ్యక్షుడు జయదేవ్, ప్రత్యేక ఆహ్వానితులుగా ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ –హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ రవికుమార్ హాజరుకానున్నట్లు తెలిపారు.

## 20న జిల్లా స్థాయి ఖోఖో పోటీలు

నిజామాబాద్ స్పోర్ట్స్, నవంబర్ 16 : ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి జూనియర్ బాలబాలికల ఖోఖో టోర్నమెంట్, సెలక్షన్స్‌ను ఈనెల 20వ తేదీన నిర్వహించనున్నట్లు నిజామాబాద్ జిల్లా ఖోఖో అసోసియేషన్ చైర్మన్ బిల్ల అనిల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకేంద్రంలోని డీఎస్ఏ మైదానంలో టోర్నమెంట్, ఎంపికలు ఉంటాయని పేర్కొన్నారు. జనవరి 1, 2006 తర్వాత పుట్టినవారు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని స్పష్టంచేశారు. పదోతరగతి పాసై, పై తరగతులు చదువుతున్న క్రీడాకారులు తమ వెంట పదో తరగతి మెమో, పదోతరగతి లోపు చదువుతున్న వారు బర్త్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, రెండు పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోలు, బోనాఫైడ్ వెంట తీసుకురావాలని సూచించారు. టోర్నమెంట్‌లో పాల్గొనేవారు.. వివరాలను ఈనెల 18న సాయంత్రం 5 గంటలలోగా ఖోఖో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నాగేశ్వర్‌రావు– 85559 96271,73965 41233, 94917 50564, 96762 69988 కాల్ చేసి లేదా వాట్సాప్ ద్వారా తెలియజేయాలని పేర్కొన్నారు. క్రీడాపోటీల్లో పాల్గొనే జట్టు ఈనెల 20వ తేదీన ఉదయం 8 గంటలకు క్రీడా ప్రాంగణంలో ఇండెక్స్ కోసం హాజరుకావాలని తెలిపారు.

## పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

ఖలీల్‌వాడి, నవంబర్ 16 : ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండో విడుత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో గురువారం పూర్తిచేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు నేతృత్వంలో కలెక్టరేట్‌లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. సాధారణ పరిశీలకులు సుబ్రా చక్రవర్తి, లలిత్ నారాయణ్‌సింగ్ సందు, గౌతమ్‌సింగ్ ర్యాండమైజేషన్‌ను నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, వోపీవోలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. వీరికి ఇప్పటికే పలు విడుతల్లో ఎంపిక చేసిన వివిధ కేంద్రాల్లో మాస్టర్ ట్రైనర్లతో పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించినట్లు కలెక్టర్ పరిశీలకుల దృష్టికి తీసుకువచ్చారు. జిల్లాలోని ఆరు సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 1549 పోలింగ్ కేంద్రాలుండగా, 7131 మందిని పోలింగ్ విధుల కోసం నియమించినట్లు వెల్లడించారు. 20 శాతం రిజర్వ్ సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని చెప్పారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో పోలింగ్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఐదు పోలింగ్ కేంద్రాల చొప్పున మహిళా బృందాలను, ఒక దివ్యాంగుల బృందం, ఒక యువతతో కూడిన పోలింగ్ బృందాలను ఎంపికచేసినట్లు చెప్పారు. మైక్రోఅబ్జర్వర్ల ర్యాండమైజేషన్ ప్రక్రియను కూడా పూర్తిచేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యాదిరెడ్డి, సీపీవో బాబూరావు, ఎన్ఐసీ అధికారి రవికుమార్, కలెక్టరేట్ ఏవో ప్రశాంత్, ఎన్నికల విభాగ అధికారులు పాల్గొన్నారు.

**బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్**

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్‌గాంధీ హన్మంతు నేతృత్వంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియను గురువారం పూర్తిచేశారు. అర్బన్ సెగ్మెంట్ నుంచి 21 మంది అభ్యర్థులు పోటీలో ఉండడంతో అదనపు బ్యాలెట్ యూనిట్లను ఏర్పాటు చేయాల్సిన అవశ్యకత ఏర్పడింది. ఈ మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధుల ఎదుట ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ పారదర్శకంగా బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు.

## బీఆర్ఎస్‌కు ఎమ్మార్పీఎస్ టీఎస్ మద్దతు



బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్న దుబ్బ ప్రాంతానికి చెందిన ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు

ఖలీల్‌వాడి, నవంబర్ 16 : ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు తెలిపారు. నగరంలోని దుబ్బ ప్రాంతానికి చెందిన ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు బీఆర్ఎస్‌కు గురువారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తానని మోసం చేసిందన్నారు. పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టమని డిమాండ్ చేస్తే పెట్టలేదని అన్నారు. మాదిగలకు న్యాయం చేస్తామని చెబితే ఇప్పుడు నమ్మే పరిస్థితి లేదని, సీఎం కేసీఆర్ దళితుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ఏర్పాటు చేసి, సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టారని గుర్తుచేశారు.

## ఘనంగా మధ్వ ఆరాధన

నిజామాబాద్ కల్చరల్, నవంబర్ 16 : నగరంలోని సుభాష్‌నగర్‌లో ఉన్న రాఘవేంద్ర ఉత్తరాది మఠంలో భక్తులు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. 1008 సత్యప్రమోద తీర్థ మహాస్వామి ఆధ్వర్యంలో మధ్వ ఆరాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ మూలవిరాట్టుకు పంచామృతాభిషేకం, స్తోత్రపారాయణం, పల్లకీసేవ, మహాహారతి తదితర పూజలు చేశారు. ఉత్తరాదిమఠం సతీశాచార్యులు మాట్లాడుతూ.. కార్తీక శుద్ధ తదియ నాడు మంత్రాలయం రాఘవేంద్రస్వామి ఆలయంలో మధ్వ ఆరాధన చేయడం అనవాయితీ అని తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.


నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

NAMASTHE TELANGANA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ My Old Surname/Name was AREPELLI NIRMALA now my New Surname/Name was AREPELLI JYOTHI R/o. H.No.1-44, Mothe, Velpur Mandal Nizamabad. T.S.

NTZ-318665

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15–21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/- ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

GST వర్తించును

సెల్ : 91827 77590

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



**యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**

**వేలం కోసం బహిరంగ ప్రకటన**

**తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ–వేలం కోసం బహిరంగ ప్రకటన**

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **27 నవంబర్ 2023**న మ. **12.30**గం. నుండి మ. **3.30** గం. మధ్య (ఇ–వేలం సమయం) ఇ–వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

**రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:**

| క్ర.సం. | బ్రాంచ్ పేరు | వినియోగదారు పేరు | రుణ A/c నం. | బకాయి మొత్తం | డిమాండ్ నోటీస్ తేది | స్థూల బరువు | నికర బరువు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | బోధన్ **C0971 TG** | భరతుల నాగ లక్ష్మి | XXXXXXXXXX0616 | 124081 | 10-అక్టోబర్-23 | 36.900 | 32.200 |
| 2 | నిజామాబాద్ | బెల్లాల్ శశాంక్ రెడ్డి | XXXXXXXXXX4515 | 536337.56 | 15-జూన్-23 | 190.900 | 141.500 |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. **12.30** గం. నుండి మ.**3.30** గం. మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

**అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**